# వృశభరాశి- 2013 సంవత్సరములో మాస ఫలితాలు

## ఏప్రిల్ 21- మే 20 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.

**2013 : జనవరి : –** ఆర్థిక ప్రణాళికలు వ్యూహాత్మకంగా రూపొందించుకుంటారు. వ్యాపార విషయాలు, భాగస్వాముల నిజాయితీ మీది అతి నమ్మకం నిర్లక్ష్యం వద్దు. సంతానానికి సంబంధించిన విషయ వ్యవహారాలు మీ కనుసన్నలలో నడుస్తాయి. సంతృప్తికరంగా ఉంటుంది.మీ వాళ్ళకు సరియైన అవకాశాలు కల్పించడానికి లేక వాళ్ళ ప్రతిభతో తెచ్చుకున్న అవకాశాలను సద్వినియోగ పరచుకోవడానికి మీరు శక్తికిమించి తోడ్పడవలసి ఉంటుంది. ఆర్థిక భారం పెరుగుతుంది. శుభకార్య చర్చలు ఫలప్రదమగుతాయి. ముఖ్య స్థానాలలో నున్న వ్యక్తులు సన్నిహితం అవుతారు. స్నేహాలు, బంధుత్వాలు ఉపయోగపడతాయి. ఆరోగ్యకరమైన మంచి వాతావరణాన్ని ఏర్పరచుకుంటారు. దూర ప్రాంతాలకు అర్జీలు, బయోడేటా పంపుతారు. దూర ప్రాంత రక్త సంబంధీకులకు మీ వ్యక్తిగత సహాయం అవసరమవుతుంది. ఒంటరి తనాన్ని పోగొట్టే బాటగా అండగా నిలవాల్సి వస్తుంది. మీ మాటల వల్లనే చాలా మంది ఊరట చెందుతారు. స్వచ్ఛమైన అష్టముఖి రుద్రాక్ష ధరించండి. వాతావరణంలో మార్పులు పరోక్షంగా ఇబ్బంది పెడతాయి.

**2013 : ఫిబ్రవరి : –** వృత్తి ఉద్యోగాలలో ఒత్తిడి అధికం అవుతుంది. చెవి, ముక్కు, గొంతు సంబంధమైన సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, వెన్ను నొప్పి, వంటివి ఇబ్బంది కలిగించవచ్చు. పొదుపు చేసిన ధనాన్ని దీర్ఘ కాలిక ప్రయోజనాలు ఉన్న వాటిల్లో పెట్టుబడి పెడతారు. ఇతరుల పేరు మీద చేస్తున్న పొదుపు ఆదాయం కాదని గమనిస్తారు. మీకు మీరుగా సంపాదించి సాధించ వలసిన వాటి గురించి ఎక్కువగా యోచిస్తారు. సహోదర, సహోదరీ వర్గానికి అండగా నిలుస్తారు. ఉద్యోగంలో ఆకస్మిక మార్పులు రావచ్చు. మార్పులు కొంత కాలం తర్వాత మంచికి దారి తీస్తాయి. శుభకార్యాల విషయంలో విజయం సాధిస్తారు. మొండికి బడిన వాటిని ఏదో విధంగా దారికి తెస్తారు. తప్పులు చేసింది చిన్న వాళ్ళే గదా వాళ్ళ వల్ల భవిష్యత్‌లో ఇబ్బందులు ఉండవని భావిస్తారు. ఇది సరియైన నిర్ణయం కాదు. ధైర్యంగా చిన్న స్థాయి వాళ్ళు తప్పులు చేయడం వెనుక ఉన్న అదృశ్య హస్తాల గురించి ఆలోచన చేయండి. సెంటిమెంట్ వస్తువులు చేజారి పోవచ్చును. జాగ్రత్త వహించండి. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.

**2013 : మార్చి : –** అన్ని విషయాల్లో పురోగతి బాగుంటుంది. ఊహించిన లాభాలు మాత్రం లెక్కల్లో కనిపించవు. ఉద్యోగపరంగా మీ స్థాయి తగ్గనున్నదని శత్రు వర్గం ప్రచారం అధికం అవుతుంది. నరదృష్టి అధికమవుతుంది. ఆర్థికపరమైన ఒత్తిళ్ళు ఉంటాయి. సర్దుబాటు చేసే కొద్దీ మరికొన్ని పుట్టుకొస్తాయి. ధనం అధిక మొత్తంలో చేతికి అందుతుంది. సంతాన పురోగతిపై పునఃపరిశీలన చేసి కొన్ని కొత్త నిర్ణయాలు అమలు చేస్తారు. కుటుంబ గౌరవానికి హాని ఉండదు. ప్రతిష్ఠ పెరుగుతుంది. కనుగోలు, అమ్మకాల విషయాలు లాభిస్తాయి. పెద్ద మొత్తంలో అడ్వాన్సులు ఇచ్చి విలువైన ఆస్తుల మీద న్యాయపరమైన హక్కులు సంపాదిస్తారు. పన్నులు వసూలు చేయు అధికారుల వలన ఇబ్బందులు రావచ్చు. ముఖ్యమైన కాగితాలు కనబడకుండా పోతాయి. రాజకీయ పలుకుబడి ఉపయోగించరు. అహంభావం కలగిన వ్యక్తులు పదవులతో సంబంధం లేకుండా దూరంగా ఉంచుతారు. మీతో కలిసి వచ్చే వ్యక్తులు మంచి స్థాయి కలిగి ఉంటారు. ఇది మంచి మలుపు అవుతుంది. ఉద్యోగంలో పరపతి పెరుగుతుంది. కార్యాలయంలో రాజకీయాలు మీడియా దృష్టిని ఆకర్షిస్తాయి. గ్రహణ దోష పరిహార శాంతి చేయాలి. రావలసిన బిల్లులు మంజూరు అవుతాయి. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి.

www.mulugu.com

**2013 : ఏప్రిల్ : –** పోటీలో విజయం సాధిస్తారు. దూరప్రాంత అవకాశాలు చేతి దాకా వస్తాయి జారిపోవు కొన్ని సాంకేతిక పరమైన అంశాలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. బ్యాంకు, వ్యాపార లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. స్వంత వాళ్ళ విషయంలో నూతన నిర్ణయాలు ప్రోత్సాహకరంగానే ఫలిస్తాయి. ఆర్థిక పరమైన సర్దుబాట్లు,మీ వ్యక్తిగత ఇతర ఇబ్బందులు బయట పడకుండా అన్ని విషయాలనూ సర్దుబాటు చేసుకుంటారు. కుటుంబంలోని ఆత్మీయ వర్గం అన్ని విషయాలకూ కలిసి రాకపోవడం, వ్యతిరేక వ్యాఖ్యానాలు మనసుకు కష్టం కలిగిస్తాయి. వ్యాపారంలో నూతన విధానాలు లాభిస్తాయి. ప్రభుత్వ పరంగా రావలసిన ధనం వస్తుంది. వాహనం కొనుగోలు చేయవలసిన తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. గృహ నిర్మాణ కార్యక్రమాల చర్చలు పూర్తి అవుతాయి. ఉద్యోగంలో మీరు చాలా మందికి జవాబుదారీ అవుతారు.బాధ్యతలు పెరుగుతాయి. నూతన బాధ్యతలు సౌకర్యంగా ఉండవు కాని ప్రతిష్టను ప్రాధాన్యతను పెంచుతాయి. దీర్ఘ కాలిక కోరికలను ఆశయాలను నెరవేర్చుకుంటారు. నిత్యం నాగసింధూరం ధరించండి. శక్తి కంకణాన్ని పూజించి ధరించండి.

**2013 : మే : –** విదేశీ యాన ప్రయత్నాలు ఉద్యోగంలో మీరు కోరుకున్న మార్పులు సానుకూల పడతాయి. ఒకప్పటి రాజకీయ మిత్రులతో వైరం పెరుగుతుంది. మీరు ఆదరించిన వారే మీ వైరి వర్గానికి బలం అవుతారు. కొన్ని విషయాలు వ్యవహారాలు స్థబ్ధతగా ఉండటానికి కారణం హిత,సన్నిహిత వర్గంలో బేధాభిప్రాయాలే కారణం. చేయని శ్రమకు ఇతరులు మీకంటే అధికంగా లాభ

పడడం వైరాగ్యానికి, కోపానికి కారణం అవుతుంది. విదేశీ కరన్సీ వస్తుంది. కొన్ని మార్గాలు, పద్దతులు అనుసరించడం ఇష్టం లేక మీకు మీరుగా కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు. కొన్ని ఆరోపణలకు లిఖిత పూర్వకంగా సుదీర్ఘ వివరణ ఇస్తారు. మీరు ఎంచుకొని ప్రశ్నించిన వాటికి జవాబులు ఇతరుల దగ్గర ఉండవు. వ్రాతలో మీకున్న ప్రావీణ్యం అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. మీరు నమ్ముకున్న వ్యక్తులు ధనాన్ని మీ పేరును దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. చాలా సందర్భాలలో దొంగల మీద చర్య తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. విందులు, వినోదాలలో క్రొత్త విషయాలు తెలుస్తాయి.ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి దేవీ పూజ చేయండి.

**2013 : జూన్ : –** ప్రయాణాలు తప్పవు. అవి లాభిస్తాయి. స్త్రీలతో వివాదాలు రావచ్చు. శత్రువర్గం బహిరంగంగా విమర్శలు చేస్తారు. మీకు ఉన్నత స్థానాలలోని వారి వద్ద ఉన్న మంచి పేరు కాపాడుతుంది. ఆర్థికంగా కొంత పెసులుబాటు, అమ్మకాలు,కొనుగోలు లాభిస్తాయి. ప్రభుత్వ పరమైన అనుమతులు లభిస్తాయి. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులలో ఉన్న లోపాలను ప్రమాదాలను గుర్తించి వాటిల్లో కొన్నింటికి దూరంగా ఉంటారు. పొరపాటు సమాచారం వల్ల మీరు తీసుకున్న చర్యలు విమర్శలకు దారి తీస్తుంది. పోటీ పరీక్షలు, ఇతర భాషలు నేర్చుకొనడం, కళా సాహిత్య రంగాలలో కృషికి అవకాశాలు కలిసివస్తాయి. దైవానుగ్రహం అడుగడుగునా ఉన్నట్లు కొన్ని సంఘటనలు నిరూపిస్తాయి. ప్రింటింగ్ టెలిఫోన్స్, రవాణా ఖర్చులు చాలా ఎక్కువ అవుతాయి. ఇది మీ ప్రగతికి తార్కాణంగా నిలుస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది. మానసిక సంతోషానికి ఇది కూడా కారణం. శ్రమను మర్చిపోతారు. మీరు అభిమానించే వ్యక్తులు పని గట్టుకొని మీమీద నేరాలు చెప్పడం, దుష్ప్రచారం చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. డబ్బు ఎంత పనయినా చేస్తుందని నమ్ముతారు. నకిలీ వస్తువుల కొనుగోలు, తప్పుడు డాక్యుమెంట్స్ వల్ల మోసపోవడం జరగవచ్చు. జాగ్రత్త వహించడం, ,షాపింగ్ చేసేటప్పుడు , ప్రయాణాలలో చోరభయం ఉంది. ఆకస్మిక తనికీల వల్ల కొందరి నిజస్వరూపం తెలుసుకుంటారు. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయుట మంచిది.

**2013 : జూలై : –** వంశపారంపర్య విషయ, వ్యవహారాలను అభివృద్ధి చేస్తారు. నిర్మాణం ఉన్న లోపాలను సవరించాలని కోరుకుంటారు. ఆత్మీయ, బంధువర్గంలోని సన్నిహితులు చేదోడుగా ఉంటారు. మిమ్ములను తమ ఆధీనంలోని వ్యక్తిగా ప్రచారం చేస్తారు. అంతరంగిక విషయాలు అంతరంగికులు బైట పెడితే తప్ప ఇతరులకు తెలియదు. ఈ విషయంలో కట్టుదిట్టంగా వ్యవహరించండి. అధికార స్థానాలలో ఉన్నవారు ప్రతి చిన్న విషయానికే మీ మీద ఆధారపడతారు. నమ్మకంలేక పోయినా నమ్మి కొన్ని ముఖ్య కార్యక్రమాలు ఇతరులకు అప్పగిస్తారు. మీరు సలహాదారులపైనా, అనుచర వర్గంపైనా అధికంగా ఆధారపడినట్లు కనిపిస్తారు. మీ మనసుకు తెలుసు మీరు ఎవ్వరి మీదా ఆధారపడలేరని శుభకార్యాల విషయంలో అనిశ్చిత స్థితి తొలగి పోతుంది. దూర ప్రాంతాల నుండి శుభ వార్తలు అనుకూలమైన సందేశాలు వస్తాయి. పుకార్లను నమ్మవద్దు. మీరు ఆశించిన వ్యక్తులలో ఆశించిన మంచి మార్పులు వస్తాయి. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి శుభప్రదం.

**2013 : ఆగస్టు: –** విద్యాసంబంధిత విషయాలకు, ప్రచారానికి ధనం ఖర్చు అవుతుంది. బలవంతులైన ప్రత్యర్ధులలో లోపాలను, బలహీనతలను దొరకపుచ్చుకుంటారు. మీకు లభించని వాటిని ఇతరులకు కూడా ముఖ్యంగా మీ వైరి వర్గానికి దక్కకుండా చేయగలరు. నిజం కన్నా అందమైన అబద్ధాలకు ఆకర్షితులవుతారు. ప్రగల్భాలకు దర్పాలకు మోసపోయే అవకాశం ఉంది. కృతజ్ఞత లేని వ్యక్తులు మళ్లీ దరిచేరుతారు. నిర్ణయాలు మీ చేతిలోనే ఉన్నాయి. అపాత్రదానం చేయద్దు. న్యాయంగా రావలసిన గుర్తింపు స్తానాన్ని ఇతరులకు కట్టబెట్టే యత్నాలు జరుగుతాయి. కాని అవి ఫలించకుండా సాంకేతిక పరమైన ఇబ్బందులు వస్తాయి. ఉద్యోగపరంగా మీ శక్తి సామర్ధ్యాలు, కృషి ప్రశంసలకు నోచుకుంటాయి. చేసిన పొరపాట్లు మళ్లీచేయకుండా జాగ్రత్త వహిస్తారు. వాస్తవ విషయాల కోసం, అబద్ధాలను నిజం చేసే యత్నాలు మానుకోమని ఉన్నత స్థానాలలోని వారితో ఘర్షణ పడతారు. జ్యేష్ఠ సంతాన విషయంలో విద్యా సంబంధిత విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. విద్యాసంబంధిత విషయాలకు ప్రయివేటు వ్యక్తులను ఆశ్రయిస్తారు. వీసా, పాస్‌పోర్టు, గ్రీన్ కార్డు వంటివి ఇతర దేశాలలో అవసరమైన అన్ని విషయాలు లాభిస్తాయి. కొత్త అవకాశాలు కలిసి వస్తాయి. కాని నిర్ణయాలు తీసుకోలేరు. ఉన్నదాంతో సంతృప్తి పడాలని నిర్ణయించుకుంటారు. మహాపాశుపత కంకణాన్ని అభిషేకించి చేతికి ధరించండి.

**2013 : సెప్టెంబరు : –** పరోక్షంగా మీ భావాలను వెల్లడిస్తారు. మీ పోరాటం కూడా పరోక్షంగానే ఉంటుంది. మీ ప్రయోజనాలను, ఆశయాలను పరిరక్షించుకొనడానికి శ్రమిస్తారు. పలుకుబడి అనవసరంగా ఉపయోగిస్తారు. అభిప్రాయ బేధాలను మీ సహజ శైలికి విరుద్ధంగా మనసులోనే, బేధాలను అణచుకొని మీకు అడుగడుగునా అడ్డుపడుతున్న వాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొంటారు. ముఖ్యమైన పోటీలలో కష్టం మీద విజయం సాధిస్తారు. కొన్ని అప్పులు చేయవలసి రావచ్చు. అవి అభివృద్ధి కొరకు మాత్రమే ఖర్చు చేస్తారు. ఆశించిన ఆర్థిక సహాయ సహకారాలు వాయిదా పడతాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకోవలసి వస్తుంది. సాహసంచేయలేని సందర్భానుసారంగా నిర్ణయాలు తీసుకోలేని ఆత్మీయ వర్గం వల్ల, భాగస్వాముల వల్ల కొన్ని ప్రయోజనాలను కోల్పోతారు. మీరు స్వయంగా ఆలోచన చేసి కొనుగోలు చేసిన ఆస్తుల విలువ బాగా పెరుగుతుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు

www.mulugu.com

మీరు తప్పుచేయరు. కష్టపడతారు. ప్రతిష్ఠాత్మకమైన మంచి ఫలితాలు సాధిస్తారు. సిద్ధగంధం ధరించండి సిద్ధగంధంతో పూజించండి. శుభప్రదము గ్రహణాల వల్ల కొన్ని చిన్నచిన్న ఆటంకాలు వస్తాయి. పనులు సందిగ్ధావస్థలో పడవచ్చు. గ్రహణదోష పరిహారం శాంతి చేయించండి.

**2013 : అక్టోబరు :–** మూఢమి వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ధనం ఉండి కూడా ఇబ్బంది పడాల్సిన స్థితి కలుగుతుంది. వాహనాల విషయంలో జాగ్రత్తలు, ప్రయాణాలు లాభిస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. విందులు, వినోదాలలో అపశృతులు, మాట పట్టింపులు చాలా దూరం పోతాయి. ఇరుగుపొరుగు వాళ్ళ మొహమాటాలు ఎక్కువ అవుతాయి. రావలసిన ధనం గురించి కొంత ఆందోళనకు లోను అవుతారు. ఆత్మీయుల మధ్య సంబంధ, బాంధవ్యాలు మెరుగు అవుతాయి. పెట్టుబడి పెట్టడానికి అనువైన రంగాలు కరువౌతాయి. పని ఉండీ ఖాళీగా కూర్చున్నట్లు అనుభూతి, పాత పుస్తకాలు, జ్ఞాపకాలు, ఉత్తరాలు ఆకర్షిస్తాయి. బంధువుల్లో సంబంధం కలుపుకోవాలన్న ఆలోచన వస్తుంది. ఇతరుల నిర్లక్ష్యం వల్ల అధికారుల వద్ద పెద్దల వద్ద మీరు మాట పడాల్సివస్తుంది. అధికార దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు, గర్వంగా ప్రవర్తించారన్న నిందలు రావచ్చు. మీ వ్యక్తిగత నిపుణతను, పద్ధతులను ఇతరులు కాపీచేస్తారు. న్యాయపరమైన అంశాల వైపు దృష్టి సారిస్తారు. ఆరోగ్య వృద్ధికి నూతన ప్రక్రియలు అమలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సంతృప్తినిస్తాయి. సర్వ రక్షా చూర్ణంతో స్నానం చేయండి. నవగ్రహ పీడా పరిహారానికి ఇది సులభమైన సూచన.

**2013 : నవంబరు :–** ఆధ్యాత్మిక వాతావరణం సంతృప్తి కలిగిస్తుంది. వ్యాపారంలో రోటేషన్ బాగుంటుంది. ఆర్థికంగా లాభంచేకూర్చే వ్యవహారాలు అనుకూలిస్తాయి. కాంట్రాక్టులు కొత్తవి వస్తాయి. చేస్తున్న వాటి పురోగతి బాగుంటుంది. కళా సాహిత్య రంగాలలోని వారికి నూతన అవకాశాలు పేరు,ప్రఖ్యాతి సంభవం. అందరి విషయంలో ఒకే విధానాన్ని అనుసరించి విమర్శలు లేని వాతావరణం ఏర్పరచుకుంటారు. మీ అభిమాన రాజకీయ నాయకుల వల్ల ప్రయోజనం లభించదు. సువర్ణ, సూక్త, ఆభరణాల విషయంలో జాగ్రత్తలు అవసరము సహోదర, సహోదరీ వర్గం వాళ్ళతో సరిసమానమైన వాళ్ళు అనాలోచితమైన పనులు చేసి ప్రతిష్టకు ఇబ్బంది కలిగిస్తారు. మీడియా వల్ల పరోక్షంగా లాభం పొందుతారు. వినోదాల వల్ల వికారం కలుగుతుంది. కొన్ని విషయ, వినోదాలకు శాశ్వతంగా దూరంగా ఉండాలని నిశ్చయించుకుంటారు. సంతానాన్ని క్రమశిక్షణలో పెట్టడంలో భాగంగా ఇంట్లో కొన్ని విషయాలను నియంత్రిస్తారు. కోపం ఎక్కువ అవుతుంది. మీకు అండగా ఉన్న వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచాల్సి వస్తుంది. బహిరంగ కృతజ్ఞత చెప్పుకునే అవకాశం ఉండదు. అధికారుల వలన ఇబ్బందులు వస్తాయి. ఆదుకునే శక్తి ఉన్న వాళ్ళు సమయానికి అందుబాటులో ఉండరు. టెలిఫోన్, సెల్‌ఫోన్ నంబర్లు అతిభద్రంగా ఉంచండి. నాగ సింధూరం ధరించండి. అష్టమూలికా గుగ్గిలంతో వ్యాపార ప్రదేశంలోను, గృహంలోను ధూపం వేయండి. దిష్టితీయండి.

**2013 : డిశంబరు:–** అధికార ధృవీకరణ పత్రాలు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల విషయంలో జాగ్రత్తలు భద్రత అవసరము.స్థిరాస్తులు వృద్ధి చెందుతాయి. కొనుగోలు అవకాశాలు వస్తాయి. ఉన్నవాటిల్లో కొన్నింటిని అమ్మి మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పమునకు ఆటంకాలు వస్తాయి. సంతానం పేరు మీద స్థిరాస్తులు బదిలీ చేయడం లేక కొనుగోలు చేయడం జరుగుతుంది. మీరు సంపన్నులని డబ్బులకు ఏ మాత్రం ఇబ్బందిలేని మనిషని ప్రజలు భావించడం తప్పుకాదు. వాస్తవ పరిస్థితులు కొంతభిన్నంగా ఉన్నప్పటికీ ఎదుటి వాళ్ళకు మనసులో మాట, ఉన్న విషయము చెప్పరు. అమాయకులైన వాళ్ళు మిమ్ములను మోసం చేసే అవకాశం ఉంది అందరినీ కాస్త ఎక్కువగానే అంచనా వేయండి. ప్రేమ వివాహాలు ఫలించవు. వివాదాస్పదం అవుతాయి. ఇద్దరికి అభిప్రాయ బేధాల మధ్య నలుగుతారు. న్యాయం ఎవరివైపు ఉందో తెలిసి కూడా చెప్పలేరు. పాదాల నొప్పులు బాధిస్తాయి. నూతన అవకాశాలను మెరుగుపరచుకోవడానికి అంతరంగిక రాజకీయాలను తక్షణం పరిష్కరించాల్సిన పరిస్తితి ఏర్పడుతుంది. నూతన వ్యక్తుల పరిచయం లాభిస్తుంది. మేధా దక్షిణామూర్తి రూపు ధరించడం వలన సత్ఫలితాలు పొందుతారు.

www.mulugu.com